
4లో

## మస్కట్‌కు వెళ్లిన కార్మికుల అవస్థలు


# సాయి సూర్య
తెలంగాణ జిల్లాలు

శనివారం 19 ఏప్రిల్ 2025 | పేజీలు : 4


# పోటీ పరీక్షల రగడ

## గ్రూప్-1 పరీక్షల్లో అక్రమాలు నిజమేనా?

సాయిసూర్య, తెలంగాణ బ్యూరో:
తెలంగాణలో పోటీ పరీక్షల నిర్వహణ అతిపెద్ద ప్రహసనంగా మారింది. ఏ పోటీ పరీక్ష నిర్వహించినా...అభ్యర్థుల అనుమానాలు నివృత్తి చేయలేకపోతోంది. తాజాగా గ్రూప్ 1 పరీక్షల అంశం మళ్లీ మొదటికి వచ్చేలా ఉంది. తెలంగాణ ఏర్పాడ్డాక ఎన్నో ఏళ్లుగా అభ్యర్థులు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూడగా వచ్చిన నోటీఫీకేషన్ వివాదాలకు కేంద్రంగా మారింది. తాజాగా హైకోర్టు ఆదేశాలతో మరోసారి రద్దు తప్పదా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఇక పరీక్షలు రాసిన అభ్యర్థులు తమకు నష్టం జరుగుతోందని..గ్రూప్ 1లో అక్రమాలు జరిగాయని రోడ్డెక్కే పరిస్థితి నెలకొంది. ఏ నిరుద్యోగులైతే గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి...కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణం అయ్యారో..ఇప్పుడు వారే ఆ ప్రభుత్వం చేతిలో మోస పోయాం అంటున్నారు. దీనిపై మరోసారి పోరాటబాట పట్టారు అభ్య ర్థులు .గ్రూప్1 నోటిఫికేషన్ 2022లో విడుదలవగా ...బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీక్




ఆరోపణలతో రెండు సార్లు ప్రిలిమ్స్ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రిలిమ్స్ మరోసారి నిర్వహించి..గ్రూప్ మెయిన్స్ పరీక్షలు చేపట్టింది. ఆ తర్వాత గ్రూప్ 1 జనరల్ ర్యాకింగ్ లిస్ట్ విడుదలైన వెంటనే అనేక అనుమానాలు అభ్యర్థులకు కలిగాయి. అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేయాల్సిన ప్రభుత్వం, టీజీపీఎస్సీ నిమ్మకు నిరెత్తనట్టు వ్యహరిస్తున్నాయి. ప్రశ్నిస్తే కేసులు పెడుతూ. .బెదిరిస్తోం దని..కానీ పారదర్శకంగా వ్యవహరించడం లేదని ఆరోపణలు ఉన్నాయి.గ్రూప్ 1 రీఎగ్జామ్ సందర్భంగా అభ్యర్థులు ఆందోళనలు చేశారు. హైకోర్టును

వివరాలు 2లో

## ప్రధానోపాధ్యాయుడి పై పోలీసులకు ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘాల నాయకులు





షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 18):
పుట్టిన తేదీ సర్టిఫికెట్ను సృష్టించి ప్రమోషన్ కోసం ప్రభుత్వాన్ని నిబంధనలను పక్కదారి పట్టించిన ప్రధానోపాధ్యాయుడి పై చర్యలు తీసుకోవాలని ఆకాష్ నాయక్,రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి, శ్రీకాంత్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లేడు చౌదరిగుడా మండల పోలీస్ స్టేషన్ లో వారు ఫిర్యాదు చేసిన ప్రతిని మీడియాకు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. జిల్లేడు చౌదర్ గూడ మండల పరిధిలోని పెద్ద ఎల్కిచేర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత స్థాయి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తు.. గణిత శాస్త్ర ప్రధానోపాధ్యాయుడిగా కొనసాగుతున్నారు అయితే ఆయన పుట్టిన తేదీ ప్రకారం ఆయన రంగారెడ్డి జిల్లాలోని ఆమనగల్ ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం 2024 ఏప్రిల్ మాసంలో ఉద్యోగ

మిగతా 3లో

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పుట్టగొడుగుల్లా మెడికల్ షాపులు.

- వ్యాపారమే పరమావధిగా అడ్డగోలు పనులు.
- ఫార్మాసిస్టులు లేకుండానే మందుల విక్రయం
- గుర్తింపులేని కంపెనీల ట్యాబ్లెట్ల అమ్మకం
- కల్తీ మందులతో నష్టపోతున్న వినియోగదారులు
- లాభాలు ఆర్జిస్తున్న మెడికల్ షాపు యజమానులు
- డ్రగ్స్ కంట్రోల్ అధికారుల పర్యవేక్షణ కరువు
- గల్లీకొక మెడికల్ షాపు తెరుస్తున్న యజమానులు
- ఎలాంటి అనుభవం లేకుండానే షాపుల నిర్వహణ



సాయి సూర్య -రంగారెడ్డి బ్యూరో:
ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని తుర్కయంజాల్‌లో మెడికల్ స్టోర్లు కిరాణా షాపుల్లా వెలుస్తున్నాయి. గల్లీకి రెండు నుంచి మూడు మెడికల్ దుకాణాలు వెలుస్తున్నాయి. స్టోర్స్‌లో ఫార్మాసిస్ట్ లేకుండానే మందులు విక్రయిస్తున్నారు. అంతేకాదు కొత్త కొత్త కంపెనీలు, గుర్తింపు లేని ఫార్మా కంపెనీల పేర్లతో మందులు అమ్మేస్తున్నారు. అధిక ధరలు, గుట్టు చప్పుడు కాకుండా నిషేధిత డ్రగ్స్ విక్రయాలు కొనసాగుతున్నాయి. జ్వరం, జలుబు, తలనొప్పి ఇలా ఏదైనా ప్రజలు నేరుగా మెడికల్ షాపునకు వెళ్ళి మందులు కొనుగోలు చేస్తున్నారు. డాక్టర్ వద్దకు వెళ్లే టైమ్ లేకనో, డబ్బులకు వెనకాడి వెళ్లలేని వారు మెడికల్ షాపులను సంప్రదిస్తున్నారు. దీంతో డాక్టర్ ప్రిస్కిప్షన్, కనీసం ఫార్మాసిస్ట్ లేకుండా మెడికల్ షాపు యజమానులు మందులు అందజేస్తున్నారు. యాంటిబయోటిక్స్‌తోపాటు రెండు, మూడు రకాల ట్యాబ్లెట్లు ఇచ్చి ప్రజల అవసరాలను క్యాష్ చేసుకుంటున్నారు. మందులు వాడినా జబ్బు నయం కాకపోతే అప్పుడు వైద్యులను సంప్రదిస్తున్నారు.

# పోటీ పరీక్షల రగడ

(మొదటి పేజీ (తరువాయి)

కూడా ఆశ్రయించారు. కానీ న్యాయస్థానం తీర్పుతో పరీక్షలు రాయక తప్పలేదు. అంతేకాదు అభ్యర్థులు ప్రభుత్వానికి ఎంత మొర పెట్టుకున్నా...కనీసం పరిగణలోకి తీసుకోలేదు. గ్రూప్1లో మొదట జీవో నెంబర్ 29 తొలగించి జీవో 55 ప్రకారం నోటీఫికేషన్ కొత్తది విడుదల చేశారు. దీనిపైనే అనేక ఆందోళనలు జరిగాయి. అభ్యర్థులను అరెస్టులు, లాఠీఛార్జీలు చేసి బెదరగొట్టారు. అంతటితో ఆగకుండా పోరాటం చేసిన అభ్యర్థులను పర్సనల్ గా టార్గెట్ చేసి...వేధింపులకు గురి చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉంటే ఆందోళనలు కొనసాగుతుండగానే స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభ్యర్థులను కించ పరిచేలా మాట్లాడారు. మొండిగా వ్యవహరించి పరీక్షలు నిర్వహించేలా చేశారు. దీంతో ఇప్పుడు అభ్యర్థులను నష్టపోయేలా చేయడమే కాదు...ప్రభుత్వానికి మచ్చ తెచ్చుకున్నారు.గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలు విడుదలయ్యాక కూడా అనేక అనుమానాలు ఉంటే...టీజీపీఎస్సీ నివృత్తి చేయలేకపోతోంది. హైదరాబాద్ లో 46 సెంటర్లలో మెయిన్స్ పరీక్ష జరగగా...20 సెంటర్ల నుంచి 512 మంది టాప్ ర్యాంకులు సాధించారు. 26 సెంటర్లో 106 మందికి మాత్రమే టాప్ ర్యాంకులో ఉన్నారు. కోటీ ఉమెన్స్ కాలేజీ నుంచి టాపర్స్ ఎక్కువ వచ్చారు. ఇక ఒకే సెంటర్లలో 110 మంది టాపర్స్ గా ఉన్న వారు పక్కపక్క కూర్చున్న వారే అని అంటున్నారు. సీట్ బై, సీట్, పక్కపక్కను కూర్చున్న అభ్యర్థులకు ఎక్కువ మందికి సేమ్ మార్కులు వచ్చాయి. ఇలాంటిదే గత ఏడాది నీట్ పరీక్షలోనూ జరిగింది. దానిపై విచారణలో పేపర్ లీక్, మాల్ ప్రాక్టిసింగ్ జరిగినట్టు తేలింది. బీహార్ కేంద్రంగా జరిగినట్టు బయటపడింది. దాంతో ఎన్టీయే చర్యలు తీసుకుంది. ఐతే గ్రూప్ 1లో మాల్ ప్రాక్టిసింగ్ జరగలేదని...కానీ మూల్యాంకనంలో తేడా జరిగిందని, ఉద్యోగాలు అమ్ముకున్నారని ఆరోపిస్తున్నారు అభ్యర్థులు.ఇక తెలుగులో రాసిన అభ్యర్థుల కంటే...ఇంగ్లీష్ లో రాసిన అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో టాప్ ర్యాంకుల్లో ఉన్నారు. పేపర్ ఉర్దూలో రాసిన వారు కూడా ఇందులో కొందరు టాప్ ర్యాంకు సాధించడం కూడా అనుమానాలకు తావు ఇచ్చింది. పేపర్ మూల్యాంకనంలో తప్పులు జరిగాయని చెప్తున్నారు. గ్రూప్ 1 పరీక్ష తెలంగాణకు చెందినది. తెలంగాణ అంటే తెలుగు భాష. కానీ ఇక్కడ అత్యున్నత పోస్టు గ్రూప్ 1లో పరీక్షల్లో తెలుగు అభ్యర్థుల జాడే లేదు. పక్క రాష్ట్రాలు, తమిళనాడు, కేరళ, కర్ణాటక సొంత భాషను అభివృద్ధి చేసుకుంటు.. నీట్ వాటి వాటిలో స్థానిక భాష కోసం పోరాడుతున్నాయి...తెలంగాణ మాత్రం తెలుగును మూలన పడేస్తోంది. తెలుగులో గ్రూప్ 1 మెయిన్స్ రాసిన వారికి నష్టం కలిగించింది. మరి సొంత రాష్ట్రంలో తెలుగులో రాస్తే ర్యాంకు రాకపోతే...యూపిఎస్సీ వంటి వాటిలో తెలుగుకు ప్రాధాన్యం ఇవ్వకపోతే నష్టం కలగదా? యూపిఎస్సీ తెలుగును ఎత్తేస్తే...పరిస్థితి ఎంటీ? రాష్ట్ర ప్రభుత్వం తెలుగును ఎత్తేసే ఆలోచనలో ఉందా? ఇవే కాదు అనేక ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలంటున్నారు.గ్రూప్ 1పై ఆరోపణలు ఇలా ఉండగా...ఇటు రాజకీయంగా ఈ అంశం అస్త్రంగా మారుతోంది. గత ప్రభుత్వంలో వచ్చిన ఈ నోటిఫికేషన్ పారదర్శకంగా పూర్తయి ఉంటే ఈ సమస్య వచ్చి ఉండేది కాదంటున్నారు.. బీఆర్ఎస్ హాయంలోనే పేపర్ లీక్ కావడం సంచలనంగా మారింది. ఇచ్చిన ఒక్క నోటిఫికేషన్ కూడా సరిగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించలేకపోయింది. అప్పుడు కాంగ్రెస్ నేతలు, ఆ పార్టీకి మద్దతుగా నిలిచిన కొందరు అభ్యర్థుల తరఫున పోరాడారు. ఐతే బీఆర్ఎస్ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి విచారణ చేపట్టింది. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక...సిట్ విచారణలో ఏం తేలింది చెప్పలేదు. ఇక బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమాలు జరిగితే సిట్ వేసి పరీక్ష వాయిదా వేసి ఊరుకుంది. అప్పుడు మాట్లాడని..కొందరు బీఆర్ఎస్ నేతలు..ఇప్పుడు కాంగ్రెస్ పై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇక కాంగ్రెస్ కూడా అప్పట్లో నిజాయితీగా, పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహిస్తామని చెప్పి...ఇప్పుడు మాట తప్పుతోందని అభ్యర్థులు అంటున్నారు. గత ప్రభుత్వం పోరాటాలు చేస్తే...కనీసం స్పందించింది. కానీ ఈ ప్రభుత్వం మాత్రం తమను లెక్కలోకి తీసుకోవడం లేదంటున్నారు. అంతేకాదు ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.విదేశాల్లో తిరిగి పెట్టబడులు తీసుకొస్తున్నాం, ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడతున్నాం అనటంతోనే కాలం వెల్లదీస్తున్నారని పోటీ పరీక్షల అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమాలు జరిగాయా? పోస్టులు అమ్ముకున్నారా? వంటి అనుమాల నివృత్తికి విచారణ జరపాలని కోరుతున్నారు. ముఖ్యమంత్రి స్పందించాలన్నారు.

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పుట్టగొడుగుల్లా మెడికల్ షాపులు.

(మొదటి పేజీ (తరువాయి)


నష్టపోవడం వినియోగదారుల వంతు అయితే లాభాలు మెడికల్ షాపుల యజమానులు అర్జిస్తున్నారు.

తుర్కయంజాల్ మున్సిపల్ లో వందలకొద్దీ మెడికల్ షాపులు నడుస్తుండగా, అందులో చాలా వరకు నిబంధనలను పాటించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మెడికల్ షాపుల్లో ప్రభుత్వ ఆమోదం పొందిన ఫార్మా కంపెనీల మందులనే విక్రయించాలి. కానీ అందుకు విరుద్ధంగా ఆయా షాపుల యజమానులు వ్యవహరిస్తున్నారు. గుర్తింపులేని ఫార్మా కంపెనీలనుంచి మెడికల్ షాపుల యజమానులకు కమీషన్ ఆశ చూపడంతో వారు కక్కుర్తి పడుతున్నారన్న ఆరోపణలున్నాయి. చిన్న పిల్లల మెడిసిన్స్ కూడా కల్తీ చేసి విక్రయిస్తున్నారు. వీటి వల్ల రోగం నయం కాకపోవడమే కాదు... దుష్పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇక ధరల విషయానికి వస్తే నిర్దేశించిన వాటికంటే ఎక్కువ ధరకే విక్రయిస్తున్నారు. వినియోగదారుడికి అమ్మే మెడిసిన్ లో దుకాణాదారుడికి కొంత మేర కమీషన్ ఉంటుంది. ఆ కమీషన్ తీసుకుంటూనే కస్టమర్ల నుంచి అధికంగా వసూలు చేసి మరింత ఎక్కువ రేటుకు అమ్మేస్తున్నారు.

దీంతో రెండు విధాలుగా ధనార్జన సాగుతోంది. ఇక డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేనిదే కొన్ని మందులు విక్రయించకూడదు. కానీ వాటిని కూడా మెడికల్ షాపుల్లో పని చేసే వారు, వాటి యజమానులు తామే డాక్టర్లుగా రోగానికి మందులు ఇస్తున్నారు. వీటిపై అవగహన ఉన్న వారు మెడికల్ షాపుల యజమానులను ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారు. ఏం చేసుకుంటారో, ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండి అని తెగేసి చెప్తున్నారు. మెడికల్ షాపులు నిర్వహించాలంటే కొన్ని నిభంధనలు పాటించాలి. డ్రగ్ అండ్ కాస్మోటిక్ యాక్టు-1940, ఫార్మసీ యాక్టు-1948 ప్రకారంగా బీ ఫార్మసీ లేదా ఎమ్ ఫార్మసీ పూర్తి చేసిన వారు మాత్రమే మెడికల్ షాపులను నిర్వహించాల్సి ఉంటుంది. షాపు పర్మిషన్ తీసుకునే సందర్భంలో సంబంధిత పార్మసిస్టుల సర్టిఫికెట్లతోపాటు వ్యక్తిగత గుర్తింపు కార్డు ప్రతులు, చిరునామా తదితర వివరాలు దరఖాస్తుతో అనుసంధానం చేసి డ్రగ్ ఇన్స్పెక్టర్‌కు సమర్పించాలి . తర్వాత సంబంధిత అధికారుల నుంచి అనుమతులు మంజూరైతే...షాపులను నిర్వాహించాలి. అంతేకాదు మందులు విక్రయించడానికి ఫార్మసిస్టులు మెడికల్ షాపుల్లో ఉండాలనే నిబంధన ఉండగా దాన్ని కూడా తుంగలో తొక్కుతున్నారు. మెడికల్ షాపుల్లో ఫార్మసిస్టులు లేకుండానే విక్రయాలు చేపడుతున్నారు. కనీసం ఫార్మసిస్టు పర్యవేక్షణలోనైనా మందులను ఇవ్వాల్సివుండగా 10వ తరగతి, ఇంటర్ అర్హత కల్గిన వారితో మందుల విక్రయాలు చేపడుతున్నారు.

ఫార్మసీ పూర్తిచేసిన వారి సర్టిఫికెట్లతో షాపుల నిర్వాహకులు తమ దందాను సాగిస్తున్నారు. ఇందుకు సంబంధిత ఫార్మసిస్టులకు ఏడాదికి లక్షల రూపాయలు చెల్లిస్తున్నారు. షాపుల నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ క్రయవిక్రయాలు సాగిస్తున్నారు. ఎలాంటి అర్హతలు లేకుండానే అడ్డదారిన పర్మిషన్లు పొందుతూ తమ దందాను సాగిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఆర్ఎంపీ, పీఎంపీలు తమ ప్రాథమిక చికిత్స కేంద్రానికి పక్కన వేరే వారి పేరిట మెడికల్ షాపును నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇంత జరుతున్నా సంబంధిత ఔషద నియంత్రణ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని, సంబంధిత షాపుల నిర్వాహకుల నుంచి మామూళ్లు ముడుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

# ప్రధానోపాధ్యాయుడి పై పోలీసులకు ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘాల నాయకులు



తేది: 18/04/2025.

శ్రీయుత గౌరవనీయులైన జిల్లేడు చౌదర్ గూడా మండల ఎస్సై గారికి వ్రాయునది..

విషయం: ప్రభుత్వాన్ని విద్యాశాఖ అధికారులను తప్పుదోవ పట్టించిన ప్రధానోపాధ్యాయుడి పై చర్యలు తీసుకోవాలని కోరుట గురించి..

అయ్యా: నేను అనగా P. ఆకాష్ నాయక్,తండ్రి శంకర్,(AISF) రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శిగా విద్యార్థి సంఘంలో పనిచేస్తున్నాను V.శ్రీకాంత్ తండ్రి అంజయ్య (SFI) రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా విద్యార్థి సంఘంలో పనిచేస్తున్నాను అయితే జిల్లేడు చౌదర్ గూడ మండల పరిధిలోని పెద్ద ఎల్కిచేర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత స్థాయి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న M. వెంకట్ రెడ్డి గణిత శాస్త్ర ప్రధానోపాధ్యాయుడిగా కొనసాగుతున్నారు అయితే ఆయన పుట్టిన తేదీ ప్రకారం ఆయన రంగారెడ్డి జిల్లాలోని ఆమనగల్ ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం 2024 ఏప్రిల్ మాసంలో ఉద్యోగ విరమణ పొందాల్సి ఉంది కానీ అలా కాకుండా (GHM)గెజిటెడ్ హెడ్ మాష్టర్ ప్రమోషన్ కోసం తన డేట్ అఫ్ బర్త్ తన ఒరిజినల్ డేటాఫ్ బర్త్ 05/04/1963 పదవ తరగతి స్కూల్ బోనోఫైడ్ ఉండగా ప్రమోషన్ కోసం 05/04/1965గా ఉద్యోగ సర్వీస పుస్తకంలో మరియు ఆన్ లైన్ లో మార్చుకొని గత 12 నెలలుగా ప్రభుత్వాన్ని మరియు విద్యాశాఖ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ పెద్దఎల్కిచేర్ల ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ సుమారు 15 లక్షల రూపాయల వరకు జీతాన్ని తీసుకున్నాడు అంతేకాకుండా 2013 వ సంవత్సరంలో ఆయన ప్రమోషన్ కోసం హైదరాబాదులోని కోటి ఆసుపత్రిలో ఫేక్ వికలాంగుడి సర్టిఫికెట్ తీసుకొని వికలాంగుల కోట కిందనే ప్రమోషన్ తీసుకున్నారని (RJD) రీజినల్ జాయింట్ డైరెక్టర్ విచారణ జరిపి గతంలోనే మహబూబ్ నగర్ జిల్లా డీఈఓ గారికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తుంది కాబట్టి ఆయన పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి ప్రభుత్వాన్ని విద్యాశాఖ అధికారులను తప్పుదోవ పట్టించి పేద విద్యార్థులకు అన్యాయం చేసిన అతనిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము..

ఇట్లు..

P. Akash nayak

M. Venkat Reddy

విరమణ పొందాల్సి ఉంది కానీ అలా కాకుండా (జి హెచ్ ఎం)గెజిటెడ్ హెడ్ మాష్టర్ ప్రమోషన్ కోసం తన డేట్ అఫ్ బర్త్ తన ఒరిజినల్ డేటాఫ్ బర్త్ 05/04/1963 పదవ తరగతి స్కూల్ బోనోఫైడ్ ఉండగా ప్రమోషన్ కోసం 05/04/1965గా ఉద్యోగ సర్వీస్ పుస్తకంలో మరియు ఆన్ లైన్ లో మార్చు కొని గత 12 నెలలుగా ప్రభుత్వాన్ని మరియు విద్యాశాఖ అధికా రులను తప్పుదోవ పట్టిస్తూ పెద్దఎల్కిచేర్ల ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ సుమారు 15 లక్షల రూపాయల వరకు జీతాన్ని తీసుకున్నాడు అంతేక కుండా 2013 వ సంవత్సరంలో ఆయన ప్రమోషన్ కోసం హైదరాబాదులోని కోటి ఆసుపత్రిలో ఫేక్ వికలాంగుడి సర్టిఫికెట్ తీసుకొని వికలాంగుల కోట కిందనే ప్రమోషన్ తీసుకున్నారని (ఆర్ జె డి) రీజినల్ జాయింట్ డైరెక్టర్ విచారణ జరిపి గతంలోనే మహబూబ్ నగర్ జిల్లా డీఈఓ గారికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తుంది కాబట్టి ఆయన పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి ప్రభుత్వాన్ని విద్యాశాఖ అధికారులను తప్పుదోవ పట్టించి పేద విద్యార్థులకు అన్యాయం చేసిన అతనిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ముగిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 18

చింతపల్లి మండల పరిధిలోని మదనాపురం గ్రామ పరిధిలో హైదరాబాద్-నాగార్జునసాగర్ రహదారిపై నెలకొని ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాలు శుక్రవారంతో ముగిసాయి. పురాతన దేవాలయం అయినటువంటి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ప్రతి ఏటా జరిపే విధంగా ఈ సంవత్సరం కూడా అత్యంత వైభవంగా కన్నుల పండుగ స్వామి వారి కళ్యాణ మహోత్సవం తో పాటు రథోత్సవ స్వామి వారికి నిత్య పూజా కార్యక్రమాలు, ప్రతినిత్యం ఊరేగింపులు, ధోపోత్సవం పలు సాంస్కృతిక కార్యక్రమాలు వేలాదిమంది భక్తులతో నిర్వహించడం జరిగింది. స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు జిల్లా నలుమూలల నుండి వేలాది మంది భక్తులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, పలు గ్రామాల మాజి సర్పంచులు ఎంపిటిసి పలు శాఖల అధికారులు గ్రామ పెద్దలు తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ కమిటీ చైర్మన్ దేరంగుల మహేష్, కమిటీ సభ్యులు ఆలయ సందర్శనకు విచ్చేసిన ప్రముఖులకు సన్మాన కార్యక్రమాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జంగిటి నరసింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, పుప్పాల లక్ష్మీనారాయణ,దేవాదాయ శాఖ ఈవో, దేవాదాయశాఖ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు వేద పండితులుతదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సేవలుఅభినందనీయంపసునూరి యుగేందర్ రెడ్డి



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ ఏప్రిల్ 18 కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయమని మాజీ జెడ్పిటిసి సలహాదారులు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు .పట్టణానికి చెందిన నల్గొండ రోడ్డులో నివాసముంటున్న మహమ్మద్ జామిన్ అలీ- జరీనాల ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉందని కెఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సృష్టికి రావడంతో యుగేందర్ రెడ్డి గారి తో కలిసి శుక్రవారం 25వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదలకు, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు తమ వంతు సహాయంగా ఉపయోగపడుతూ, రక్తదాన కార్యక్రమాలు వంటివి చేపట్టడం అభినందనీయమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మునుముందు మరెన్నో చేయాలని సూచించారు. మీరు చేసే సేవా కార్యక్రమాలలో తాను కూడా పాలుపంచుకుంటానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సొసైటీ నిర్వాహకులు ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము, కూన భానుచందర్ సభ్యులు అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, దండు రవికుమార్, గ్యార యాదగిరి, ఆర్కే, కుందారపు సాయి, సురేష్ ,అందుగుల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు.

### పాస్టర్ ఆర్ జెకర్యా ఆధ్వర్యంలో





కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ ఏప్రిల్ 18కొండమల్లేపల్లి హైదరాబాద్ రోడ్డు అంబేద్కర్ కాలనీలో పరిశుద్ధాత్మ ప్రార్థన మందిరంలో పాస్టర్ ఆర్ జకరయ్య గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనం గా నిర్వహించడం జరిగిన దిగుడ్ ఫ్రైడే అనగా ఏసుప్రభువు మరణం యొక్క విశిష్టతను గురించి తెలుసుకోవడం ఏసుప్రభుల వారు పరిశుద్ధతతో జన్మించి మానవ స్వరూపాన్ని ధరించుకొని ఏ పాపము లేకుండా ముప్పై మూడున్నర సంవత్సరాలు ఈ భూమి మీద జీవించాడు మూడున్నర సంవత్సరాలు సేవ చేశాడు నరునిగా వచ్చి మనసి పాపము వలన కలిగిన శిక్ష అంతా తనమీద వేసుకొని మానవుని శాశ్విత మరణాన్ని తొలగించి జీవాన్ని ఇవ్వడం కొరకు కఠినమైన సిలువ శిక్ష భరించి మానవుని ప్రతి పాపమును ప్రాయశ్చిత్తం చేశాడు. ఆయన కలువరి సిలువలో పలికిన ఏడు మాటలను సంఘ సభ్యు లైన ఏడుగురు విశ్వాసులు ఒక్కొక్కటిగా తీసుకొని ఏడు మాటల యొక్క విశిష్టతను గురించి వివరించడం జరిగింది. గుడ్ ఫ్రైడే వేడుకలలో చాలామంది విశ్వాసులు భక్తిశ్రద్ధలతో దేవునిని ఆరాధించడం జరిగినది.

# ప్రజలదాహార్తి తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

### - బిజెపితోనే దేశ అభివృద్ధి..- బిజెపి జిల్లా నాయకులు గోపిడి అనిల్ రెడ్డి




చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 18 భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని బిజెపి జిల్లా నాయకులు గోపిడి అనిల్ రెడ్డిఅన్నారు. శుక్రవారం చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర్ నగర్ లో పాదచారుల కోసం వేసవి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తీసుకువెళ్లాలనిసూచించారు. నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పలు రాష్ట్రాల్లో చేపడుతున్న అభివృద్ధి పథకాలు నిరుపేద ప్రజలకు ఎంతో మేలు చేసే విధంగా ముందుకు తీసుకెళ్తున్నారు అన్నారు. మును ముందు రాబోవు స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ను ఎంపిటిసిల స్థానాలకు పోటీ పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. తెలంగాణలో రాబోయేది భారతీయ జనతా పార్టీ అని వారు వ్యాఖ్యానించారు. ప్రతి సంవత్సరం సేవా దృక్పథంతో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నా రు. బాటసారిలు చలివేంద్రాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కనిగిరి గోవర్ధన్, సందుపట్ల రాజేష్ సాగర్, కొట్టే పర్వతాలు, పల్లపు శ్రీను,సందుపట్ల లక్ష్మణ్, వినీత్, క్రాంతి రెడ్డి, కుంటల క్రాంతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుడిపల్లి మండలం కేంద్రములో నూతన సి సీ కెమెరాలు



గుడిపల్లి మండలం సాయి సూర్య న్యూస్ ఏప్రిల్-18గుడిపల్లి మండల కేంద్రం లో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి కి గ్రామస్తులు సంప్రదించగా స్పందించిన రాజశేఖర్ రెడ్డి వెంటనే వాటికీ ఐయే ఖర్చులు వివరాలు తెలుసుకొని 12000రూపాయల విలువ చేసే పరికరాలు అందిచి టెక్నిషియన్ ఆదాసు రమేష్ కి ఇచ్చి వెంటనే పని మొదలు పెట్టాడు గుడిపల్లి మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కార్యాలయం లో అందచేయడం జరిగింది

# జహీరాబాద్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి




## ఆయనతో పాటు ఉజ్వల్ రెడ్డి.

జహీరాబాద్ సూర్య న్యూస్ ఏప్రిల్ 18 గాంధీభవన్లో టిపి సిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన గురువారం రోజు జరిగిన జహీరాబాద్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో కలిసి రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ నాయకులు అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంలో వేగం పెంచాలని జై బాపు, జై భీమ్ ,జై సంవిధాన్ కార్యక్రమాల్లో తప్పనిసరిగా పాల్గొనాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ ,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మాజీ మంత్రి గీతారెడ్డి, ఎమ్మెల్యేలు ,కంటెస్టింగ్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 18): పట్టణంలోనిఏవి కన్వెన్షన్ హాల్ లో ముట్పూర్ గ్రామానికి చెందిన మొగిలి గిద్ద ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ జనార్ధన్ రెడ్డి కుమారుడు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి వెంట మాజీ ఎంపీటీసీ లు కట్ట వెంకటేష్ గౌడ్, కుమారస్వామి గౌడ్, పురుషోత్తం రెడ్డి ,అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశాలు ప్రభుత్వానికి పోలీసులకు లెక్కలేదా?

- -కవుల సరస్వతి సూటి ప్రశ్న
- -కురుమిద్దలో పెద్ద చెరువును ఫెన్సింగ్ ఏర్పాటు చేయొద్దు
- -కోర్టులో స్టే వున్న భూములను స్వాధీనం చేసుకోవద్దు
- -రైతుల పక్షాన నిలబడండి
- -పోలీస్ బలగాలను కోరిన కవుల సరస్వతి



యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 18):. కోర్టు ఆదేశాలు ప్రభుత్వానికి, పోలీసుల బలగాలకు , గౌరవం లేదని ఫార్మాసిటీ వ్యతిరేక కమిటీ నాయకురాలు కవుల సరస్వతి ప్రశ్నించారు. శుక్రవారం అనంతరం ఆమె మాట్లాడుతూ... గత 15 రోజులుగా ఫార్మాసిటీ బాధిత గ్రామాలలో రెవిన్యూ అధికారులు, పోలీసు బలగాల సహాయంతో గ్రామాలలో తిరిగి భూముల చుట్టూ ఫెన్సింగ్ వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేడిపల్లి, నానక్ నగర్ తాడిపత్రి, కురుమిద్ద గ్రామాలలో కంటెంట్ ఇచ్చిన భూములు, అసైన్మెంట్ భూములలో కూడా పనులు చేయొద్దని అవి స్వాధీనం చేసుకోవద్దని రెవెన్యూ అధికారులను కోరారు. తెలంగాణ హైకోర్టు నుంచి స్టే వుండగా ఆర్డీవో అనంతరెడ్డి, పోలీస్ అధికారులు కోర్టు ఆర్డర్ ను ఎలా ధిక్కరిస్తారని ఆమె తప్పు పట్టారు. ఫార్మా రైతులకు, ఫార్మాసిటీ పోలీసులు అండగా



ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కానీ పోలీసు బలగాలు చట్టానికి వ్యతిరేకంగా, రైతులను భయాందోళన కురిచేస్తూ, చట్టాన్ని ఉల్లంఘించడమేనని ఆమె వాపోయారు. మా భూములను ఫెన్సింగ్ వెయ్యొద్దని మాట్లాడితే పోలీసులు బెదిరించి కేసులు పెడతామని భయోందాలులకు గురిచేస్తున్నారు. ఇబ్రహీంపట్నం ఏసీబీకి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వాపోయారు.

కేసులు పెట్టిన, జైల్లో పెట్టిన రైతులకు అండగా ఉంటామని ఫార్మాసిటీ వ్యతిరేక కమిటీ పత్రిక విలేకరులతో మాట్లాడారు. ఎన్ని నిర్బంధాలైనా భరిస్తాం, కానీ ఫార్మాసిటీని రానీయకుండా ఎదుర్కొంటాం అని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# మస్కట్‌కు వెళ్లిన కార్మికుల అవస్థలు

## ఏజెంట్ల మోసంతో రోడ్డున పడ్డ చిక్కోలు వాసులు

## ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పిన మంత్రి రామ్మోహన్

శ్రీకాకుళం,ఏప్రిల్18 శ్రీకాకుళం జిల్లా నుండి ఉపాధి కోసం మస్కట్ వెళ్లిన కార్మికుల సమస్యపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కింజారపు రామ్మోహన్ నాయుడు తక్షణమే స్పందించారు. మస్కట్‌లో కంపెనీ చేత పని లేకుండా, జీతభత్యాలు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్న 9 మంది తెలుగు కార్మికులతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం కార్యాలయం నుండి వీడియో కాల్ ద్వారా మాట్లాడి అక్కడి పరిస్థితులను గురించి అడిగి తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు. కార్మికులు తమ సమస్యలను కేంద్ర మంత్రికి వివరించగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వారిని త్వరితగతిన స్వదేశానికి సురక్షితంగా తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపడుతామని వారికి హామీ ఇచ్చినట్లు- పేర్కొన్నారు. అలాగే కార్మికుల కుటు-ంబాలు ఏమాత్రం అధైర్య పడొద్దని, ప్రభుత్వం తరపున కార్మికులకి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.కాగా, పొట్టకూటి కోసం విదేశాలకు వెళ్లిన 9 మంది వలస కూలీలు ఒమన్ రాజధాని మస్కట్ ÷రిళి చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాము మస్కట్ కి వెల్డింగ్ పనిమీద వచ్చామని, అయితే తాము ఇక్కడకి వచ్చిన తరువాత క్లీనింగ్ చేయమని చెబుతున్నారని, తమ ఏజెంట్లు ఇక్కడ పని ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజులుగా తమకు కనీసం ఆహారం కూడా లేదని వాపోయారు. తాము వచ్చినప్పటి నుంచి ఏజెంట్లకు



సమస్యలు చెప్తున్నా పట్టించుకునే నాధుడు లేదని, ఇప్పుడు తామంతా నడిరోడ్డున పడ్డామని, డబ్బులు కట్టాలంటూ మమ్మల్ని బెదిరిస్తున్నారని కన్నీటి పర్యంతం అయ్యారు.

# ఆపదలో అండగా నిలిచిన బాల్య మిత్రులు

## చింతుల్ల 2004- 2005 బ్యాచ్ చెందిన విద్యార్థులు

## వైద్య ఖర్చులకోసం 83 వేలు ఆర్థిక సాయం



యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 18):. మండల పరిధిలో చింతుల్ల గ్రామానికి చెందిన జక్కుల రవీందర్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అదే గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు, 2004-2025 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి విద్యార్థులు వైద్య ఖర్చులకోసం 83 వేలు ఆర్థిక సాయం అందించి, బాల్య మిత్రులు అండగా నిలిచారు. రవీందర్ తల్లిదండ్రులు తన కుమారునికి ఆర్థిక సాయం అందించినందుకు ఆ చిన్ననాటి స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న స్నేహితునికి ఆర్థికంగా ఆదుకోవడంలో రవీందర్ కు కన్నీటి భాష్పాలు రావడంతో స్నేహితులు కన్నీటి చుక్కలను తూర్చిన సంఘటన కలత చెందినది. ఏ వ్యక్తికైనా ఆపదలో ఉన్నప్పుడు బంధువులే కాదు, సొంత కుటుంబమే కాదు, తోటి స్నేహితుడు కూడా సాయం చేయొచ్చని బాల్యమిత్రులు రుజువు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి.



జహీరాబాద్ సూర్య న్యూస్ ఏప్రిల్ 18 గాంధీభవన్లో టిపి సిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన గురువారం రోజు జరిగిన జహీరాబాద్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో కలిసి రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ నాయకులు అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంలో వేగం పెంచాలని జై బాపు, జై భీమ్ ,జై సంవిధాన్ కార్యక్రమాల్లో తప్పనిసరిగా పాల్గొనాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ ,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మాజీ మంత్రి గీతారెడ్డి, ఎమ్మెల్యేలు ,కంటెస్టింగ్ అభ్యర్థులు పాల్గొన్నారు.